నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
28 జూలై
2025

# బీసీ డిక్లరేషన్ కాదు ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

**బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర**
**బీజేపీలో బీఆర్ఎస్ చేరికపై సీఎం రమేశ్ చెప్పింది నిజమే**
**అది తప్పని నిరూపించే దమ్ము కేటీఆర్‌కు ఉందా?**
**ఖబడ్దార్ కేటీఆర్ ఇకపై దుష్ప్రచారం చేస్తే అంతు చూస్తాం**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, జూలై 27(నినాదం) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. "రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలవుతున్నాయని, అదనంగా బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. అంటే తెలంగాణలోవంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతున్నారు. అట్లాంటప్పుడు అది బీసీ డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ ముస్లిం డిక్లరేషన్ అనే విష వృక్షాన్ని అడ్డుకోకపోతే దేశమంతా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. కవితపై కేసులు ఎత్తేస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేస్తామంటూ సీఎం రమేశ్ ఎదుట కేటీఆర్ చేసిన ప్రతిపాదన ముమ్మాటికీ వాస్తవమేనన్నారు. అది తప్పని చెబుతున్న కేటీఆర్ కు బండి సవాల్ విసిరారు. "నేనే వేదిక ఏర్పాటు చేసి సీఎం రమేశ్ ను తీసుకొస్తా. డేట్, టైం ఫిక్స్ చేయ్. దమ్ముంటే చర్చకు రా. ఎవరిది తప్పో తేలుద్దాం"అని సవాల్ విసిరారు. ఈరోజు కరీంనగర్ లో జిల్లా ప్రధాని ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే పూర్తి వివరాలిలా ఉన్నాయి.

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత

ఇంకో విషయం ఏమిటంటే.. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలి. నేనడుగుతున్నా.వేరే మతాలకు సంబంధించిన ప్రార్ధనా మందిరాలను, మసీదులను కూల్చే దమ్ముందా? రోడ్డుకు అడ్డంగా ఎన్నో ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. ఆ పనిచేయకుండా నిత్యం పూజలందుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని ఎందుకు కూల్చివేశారు? త్వరలో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తి పరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్ధమవుతోంది. ఖబడ్దార్ఇ ది మంచి పద్ధతి కాదు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తాం. 80 శాతం హిందూ ఓట్లను ఏకం చేస్తాం.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాదు ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారు. కానీ తీరా చూస్తే 32 శాతం మాత్రమే బీసీలకు, మిగిలిన 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అందుతున్నాయి. అంటే బీసీలకు అదనంగా ఇచ్చే రిజర్వేషన్లు 5 శాతమైతే, ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. అసలు దీనిని బీసీ డిక్లరేషన్ ఎట్లా అంటారు ఇది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే. బీసీ సంఘాలకు సిగ్గు లేదా,బీసీ రిజర్వేషన్లకు వంతపాడుతున్న బీసీ సంఘాల నేతలకు సిగ్గు లేదా? బీసీలకు అన్యాయం చేస్తుంటే ఏం చేస్తున్నారు? ఒక ప్లాన్ ప్రకారం తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తున్నారు. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లను అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం.బీసీ ముసుగులో ముస్లింలకే 100 శాతం రిజర్వేషన్లు అందించే కుట్ర

50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసిన. హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్ధమైతుంది.

పేరుకేమో 42 శాతం బీసీల రిజర్వేషన్లు.... వాటిని దోచిపెట్టేదేమో ముస్లింలకు. దేశంలో 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలైతున్నయ్. గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసినారు. బీజేపీ సింగిల్ గానే ఎన్నికల్లో పోటీ చేస్తుంది.తెలంగాణలో బీజేపీ స్వతహాగా పోటీ చేయబోతోంది. ప్రజలంతా బీజేపీవైపు ఉన్నారు. అందరికీ ఇచ్చారు అధికారం. ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం అని ప్రజలంతా భావిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బీజేపీ అత్యధిక స్థానాలు గెలవబోతోంది. ఎందుకంటే గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు. కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నాను అన్నారు.

# సహించేది లేదు.. సస్పెండ్ తప్పదు..?

**సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమం**
**ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట**
**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, జూలై 27 (నినాదం) :** అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.. సస్పెండ్ తప్పదని, సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమమని, ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి కళాశాల ను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 68 మంది విద్యార్థులకు అస్వస్థత కావడం జరిగిందని, ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని, విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో వైద్యులు, జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపరింటెండెంట్ సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం వల్ల విద్యార్థులు త్వరగా కోలుకోవడం జరిగిందని, వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం దొరికినప్పుడు గురుకులాలను తనిఖీ చేస్తానని, వంట ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను, మెస్ చార్జీలను పెంచి అండగా నిలిచిందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని అన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల సందీప్, పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

**సమస్యల పరిష్కారంలో ఇంకా జాప్యం తగదు**
**దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**వనపర్తి ప్రతినిధి,జూలై 27(నినాదం) :** జర్నలిస్టుల పట్ల పాలకులు తీవ్రమైన వివక్షను చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ఆదివారం షాద్ నగర్ లోని నాగులపల్లి రోడ్ లో స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో టీడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం, టీయూడబ్ల్యూజే-143 యూనియన్ నాయకుల చేరిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఒక యూనియన్ కు తమ జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తున్నారని, జర్నలిస్టులకు అన్ని విధాలా అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, గుర్తించిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. ఫెడరేషన్ షాద్ నగర్ అధ్యక్షుడు రఘునందన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి సైదులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు యర్రమిల్లి రామారావు, దేవేందర్, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**-ఫెడరేషన్ లో చేరిన కేపీ, వందమంది జర్నలిస్టులు**

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా(కేపీ)తో పాటు వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్ళకు చెందిన దాదాపు వందమంది జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఫెడరేషన్ లో చేరిన జర్నలిస్టులను ఆయన అభినందించారు.

# సగర్లను బీసీ డీ నుంచి బీసీఏ లకు మార్చాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సీట్లు కేటాయించాలి**
**సగర కళ్యాణ మండపం నిర్మాణం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మేఘారెడ్డి**







**వనపర్తి ప్రతినిధి, జూలై 27 (నినాదం) :** సగర కళ్యాణ మండపం నిర్మాణం చేసే బాధ్యత నాదేనని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణస్వీకారం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు.మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ ను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లు కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ కు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని తెలిపారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సగరులు ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సంయుక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సాగర్, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పానగల్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**బీజేపీ సంపూర్ణ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం**
**బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీజేపీ**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ**



**వనపర్తి ప్రతినిధి,జూలై 27(నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయాలని, బిజెపి సంపూర్ణ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావును మర్రికుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా గజమాలతో స్వాగతించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు, జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్, కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని, డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల అవినీతిరహిత పాలన, వికసిత్ భారత్ లక్ష్యాన్ని గడపగడపకు తెలిపి స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఘనవిజయం సాధించి పెట్టాలని కోరారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం ఇవ్వడం బిజెపి వ్యతిరేకిస్తుందని, రాబోయే డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వంలో ముస్లింలను కలపకుండా 42 శాతం రిజర్వేషన్ కేవలం బీసీలకే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ మంత్రి డీకే అరుణ మాట్లాడుతూ పేద ప్రజలంతా ఆర్థికంగా ఎదగాలని, ఆర్థికంగా ఎదిగిన రోజే పేదరికం పోయి ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంతో పేదలకు, మహిళలకు, యువకులకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, విద్యారంగం, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధిని అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. కరోనా సమయం నుండి నేటి వరకు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని,తెలంగాణలో బిజెపి అధికారంలో రావాలని ప్రజలు అనుకుంటున్నారని, దానికి బీజం వేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్, కౌన్సిలర్లు, చైర్మన్ లను అత్యధికంగా బిజెపి గెలవాలని అన్నారు. పదేండ్ల అవినీతి బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారని, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలైనా మాటలు తప్ప రేవంత్ చేతుల్లో ఏమీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, గౌని హేమారెడ్డి, బి.శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్, కదిరే మధు, అలివేలమ్మ, జిల్లా నాయకులు సుమిత్రమ్మ, కుమారస్వామి, వెంకటేశ్వర రెడ్డి, బాశెట్టి శ్రీను, సీతారాములు, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి, తిరుమలేష్, బాబురావు, సుగూరు రాములు, రాఘవేందర్ గౌడ్, అశ్విని రాధా, ఎండి.ఖలీల్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

**జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు**

**కోదాడ,జూలై 27(నినాదం):** హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆగస్టు మూడవ తారీఖున జరిగే వైశ్య రాజకీయాల రణభేరిని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు వైశ్య సంఘాలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన రణభేరి కార్యక్రమంలో మాట్లాడుతూ వైశ్య శక్తి ఐక్యతకు కోదాడ నియోజకవర్గం నుండి రణభేరి సన్నాహక సమావేశాలను మండలాల వారీగా మండల హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం అనంతగిరి మోతే నడిగూడెం మునగాల, చిలుకూరు మండలాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి గరిడేపల్లి నేరేడుచర్ల పాలకీడు హుజూర్నగర్ మండలాలలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఈ సమావేశాలకు మండల గ్రామస్థాయి అధ్యక్షులు ప్రముఖ నాయకులు వాసవి క్లబ్ ప్రతినిధులు మహిళా విభాగం నాయకులు వివిధ సంఘాల పెద్దలు నాయకులు హాజరుకావాలని కోరారు ఆయన వెంట సంఘ నాయకులు ఉన్నారు



# రైలుకింద పడి వ్యక్తి మృతి

**మిర్యాలగూడ జూలై 27( నినాదం)** మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పందిరి జానయ్య వయసు40 సంవత్సరములు, వృత్తి కూలి పని, కులం ఎస్సీ మాదిగ, నివాసము ఇందుగుల గ్రామం, మాడుగుల పల్లి మండలం, నల్లగొండ జిల్లా. ఇతను గత కొంతకాలంగా కూలీ పని చేసుకుంటూ జీవిస్తూ ఉండేవారు. గత కాలంగా తన భార్య లేకపోవడం వల్ల మానసిక ఆందోళనకు గురి అయి, మతిస్థిమితం తప్పి మాడుగుల పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై బి రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
28 జూలై 2025



## ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహా గర్జనను విజయవంతం చేయాలి

### ఆహ్వానం అందించిన కన్వీనర్ బిక్కుమల్ల సుధాకర్



**దమ్మపేట, జూలై 27(నినాదం):** ఆగస్టు మూడవ తేదీన హైదరాబాదులో నిర్వహించే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహాగర్జనకు మండలంలో ఉన్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు హాజరుకావాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావుతో కలసి అశ్వరావుపేట నియోజకవర్గం కన్వీనర్ బిక్కుమల్ల సుధాకర్ ఆదివారం ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ఆహ్వాన అందజేశారు. ఈ మేరకు ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధించుకోవడం కోసం ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహా గర్జనకు తప్పకుండా అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దారా ప్రసాద్, సెక్రటరీ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ సాయిరాం, లక్ష్మీనారాయణ, వినోద్, పోసి, ప్రదీప్, చక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మందలపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జూలై 27(నినాదం):** మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల ప్రశాంతి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి వర్షపు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్రమంలోనే మండల కేంద్రంలోని షాదీ ఖానా వద్ద వరద ప్రవాహ ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ దిశలో స్థానిక విజయ గణపతి లారీ ఆఫీస్ ను సందర్శించి నిర్వాహకుల ద్వారా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.


## మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



**దమ్మపేట, జూలై 27(నినాదం):** అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావును హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలపై త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్, వాడే నాగరాజు, గాదెగోని వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఐటీడీఏ పిఓ సతీమణి శ్రీమంత వేడుకలు

### పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జూలై 27(నినాదం):** భద్రాచల పట్టణ కేంద్రంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సతీమణి శ్రీమంత వేడుకలు ఐటీడీఏ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి వాకిటి శ్రీహరి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు పాల్గొని ఆశీర్వదించారు.

## మరకత లింగేశ్వరుడి సేవలో రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ



**చేవెళ్ల జులై 27 ( నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం అన్నదాత షెడ్డు దాత, రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి మాజీ అడిషనల్ ఎస్పీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్, యాదయ్య పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యున్నతమైన యూనివర్సిటీలలో

# ఆల్‌ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

### ఆల్ ఫోర్స్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో నరేందర్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం) :** దేశంలోనే అత్యున్నతమైన పేరొందిన యూనివర్సిటీలలో తమ ఆల్ ఫోర్స్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని ఆల్ ఫోర్స్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆల్ ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ నగరంలో ఆల్ ఫోర్స్ కళాశాల ఫ్రెషర్స్ విద్యార్థులు ఆటపాటలతో పసందైన డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. ఈ సందర్భాంగా కళాశాల అధినేత వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పదో తరగతి వరకు చదువులు ఒకటయితే ఇంటర్మీడియట్ రెండేళ్లు కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగం సాధించగలుగుతారన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో బోధిస్తున్నటువంటి విషయాలను చాలా సులభంగా నేర్చుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించినారువుతారని అభిప్రాయపడుతూ ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నూతన ఉత్సాహంతో ముందుకు పయనించాలని వారు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యల తల్లి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక దృష్టి ఉంటుందని, వార్షిక ప్రణాళికల భాగంగా వివిధ దశల్లో





సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్ధులకు మంచి విద్యతోపాటు క్రమ శిక్షణకు అలవాటు పడాలని, అపుడే తమ భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థయిలో సత్తాచాటగలరని అన్నారు. తమ ప్రతిష్టాత్మక ఆల్ ఫోర్స్ కళాశాలలో మెరుగైన ఉన్నత స్థాయి విద్యను అందించడంలో మంచి పేరు ఉందని, అందువల్లే నిజామాబాద్ లో ఉన్న విద్యార్థులకు మంచి విద్య అందించి ఐఐటి, ఎంసెట్ కోర్సుల్లో ఉత్తమ కోచింగ్ అందించడమే ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ప్రధాన ఉద్దేశమని అన్నారు. తమ విద్యార్థులకు ఐఐటిలో చదువుకోసం దేశంలోనే ప్రఖ్యాతినొందిన ఐఐటి కళాశాలలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఐఐటి చదువుల కోసం విద్యార్థులు కష్టపడి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని కోరారు. దేశ వ్యాప్తంగా గల 28 ఐఐటి యూనివర్సిటీలు ఉండగా అందులో 25 ఐఐటి కళాశాలల్లో తమ విద్యార్థులు సీట్లు సాధించడమే లక్ష్యమని అన్నారు.

ఇంటర్లో ఈ రెండు సంవత్సరాలు చదువుపైనే శ్రద్ధపెడితే తమ జీవితమే మారిపోతుందని, భవిష్యత్ బంగారుమయంగా మారుతుందన్నారు. అదు తమ తల్లిదండ్రులు ఆశించిన లక్ష్యాలను కలలను నెరవేర్చినవారవుతారని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన డ్యాన్సులు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో, ఎయిమ్స్ లో తదితర ఖ్యాతి గడిచిన కళాశాలలో సీట్లు సాధించిన అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా విద్యార్థులు చేసినటువంటి "అమ్మ నువ్వు ఇచ్చిన జీవితం చాలా విలువైనది" "మొబైల్ ఫోన్ వద్దు పుస్తకాలే ముద్దు" నాటికలు చాలా ఆకట్టుకున్నాయి.

## వికలాంగులకు పెన్షన్ పెంచాల్సిందే..

### ఆగస్టు 2న చేవెళ్లలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సదస్సును విజయవంతం చేయాలి

### వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు పెన్షన్ దారులందరూ అధికసంఖ్యలో తరలిరావాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ




**చేవెళ్ల జులై 27(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగలు డిమాండ్ చేశారు.ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఊరెళ్ళ గ్రామంలో ఎమ్ఆర్ పిస్ మండల అధ్యక్షులు ఊరంట ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ " ఎన్నికల ప్రచారంలో మా ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధులు వితంతువులు చేయూత పరిధిలోకి వచ్చే అన్ని రకాల పెన్షన్లను 4వేలకు అలాగే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఆరేళ్లు గడిచిన కొత్త ఫింఛన్ల ప్రక్రియ మొదలు కాలేదని, అన్ని అర్హతలు ఉండి పింఛన్ రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. 20 నెలలుగా పెన్షన్దారుల డబ్బులు లెక్కిస్తే నెలకు 1000 కోట్ల రూపాయల చొప్పున 20 నెలలకు 20 వేల కోట్ల రూపాయల డబ్బులను ప్రభుత్వం పక్కదారి పట్టించి పెన్షన్ దారులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. పెన్షన్ దారులను ప్రభుత్వం దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మౌనం వహించడం దారుణమని అన్నారు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదు.., కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా అని ప్రశ్నించారు. వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి గుర్తు చేసేందుకు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తమని, ఆగస్టు13 లోపు పెన్షన్ పెంచకపోతే హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల గర్జనతో యుద్ధమే కొనసాగుతుందని హెచ్చరించారు. చేవెళ్లలో ఆగస్టు 2న పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు క్యాసారం శంకర్రావు మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూ ఐజేయు మండల కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులువిజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చారకొండ మండల కేంద్రంలో ఐజేయు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కమిటీ అధ్యక్షులుగా పగడాల ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రామకృష్ణ, కోశాధికారి గా నల్ల కిరణ్, ఉపాధ్యక్షునిగా పల్లె వెంకటయ్య కార్యవర్గ సభ్యులుగా, చరణ్ రామస్వామి మరో ఇద్దరిని ఎన్నుకున్నారు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు మోహన్, పాశం యాదగిరి, జిల్లా ఈసీ నెంబర్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ జర్నలిస్టులు వెంకటయ్య గౌడ్, సామల శ్రీను పాల్గొన్నారు అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను, ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** భారత దేశ శాస్త్రసాంకేతిక రంగాన్ని కొత్తపుంతలు తొక్కించిన మహనీయుడు, సామాన్యుడి నుంచి అసామాన్యుడిగా ఎదిగిన అపరమేధావి, ప్రజల రాష్ట్రపతిగా, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించబడి జననం నుంచి మరణం వరకు దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన అపరభగీరథుడు డాక్టర్.ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జర్పుల లక్పతి నాయక్, డైరెక్టర్ నరేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, బాలరాజ్ , కల్వకుర్తి అసంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు కంది కంటి రాజేందర్ గౌడ్ ,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు..

## ప్రతిఒక్కరూ కృషి చేయాలి




**మహేశ్వరం, జులై 27 (నినాదం):** బంజారా జాతిలో భగవత్ స్వరూపునిగా, అవతార పురుషునిగా, సామాజిక క్రాంతి వీరుడుగా, సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా పూజలందుకుంటున్నారుని, మహారాజ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే తరానికి గుర్తింపు ఉండాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గ్రామంలో పరిధిలోని గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ వైభవంగా ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలమాలలు వేసి నైవేద్యాలు హారతి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రపంచ దేశాల రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు కలిసికట్టుగా అందరి సహకారంతోనే దిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు పత్రు నాయక్, రంగారెడ్డి జిల్లా గిరిజన నాయకులు ప్రధాన కార్యదర్శి రూప్ సింగ్ నాయక్, రాములు నాయక్, భక్తులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### శాసనసభ్యులు కాలె యాదయ్య

### ప్రాణః హాస్పిటల్, సుశ్రుత చిల్డ్రన్స్, జనరల్ హాస్పిటల్స్ ను" ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జులై 27( నినాదం):** ప్రజలకు మెరుగైన వైద్య సేవాలాందించాలని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాణః హాస్పిటల్, సుశ్రుత చిల్డ్రన్స్ జనరల్ హాస్పిటల్స్ ను శాసనసభ్యులు కాలే యాదయ్య. స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవాలాందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేకపూజలు నిర్వహించిన కార్పొరేటర్



**అల్వాల్, జూలై 27 (నినాదం):** మహంకాళి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు హాజరై అమ్మవార్ల ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ .బైరు అనిల్.సిద్ధి రాములు.నర్సింగ్ .మర్రి శీను .ప్రేమ్ కుమార్ .అశోక్ యాదవ్ .సతీష్ .శెంకర్.రమల్లేష్ .సిద్ధులు .సుధాకర్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

